క్లుప్తంగా

భూసార పరీక్షలతో బహుళ ప్రయోజనాలు

కొడవలూరు: భూసార పరీక్షలతో బహుళ ప్రయోజనాలున్నాయని కోవూరు ఏడీఏ డి.సుజాత తెలిపారు. మండలంలోని కొడవలూరు, గుండాలమ్మపాళెంలో భూసార పరీక్షలపై రైతులకు బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూసార పరీక్షల వల్ల నేల స్వభావాన్ని తెలుసుకోవచ్చన్నారు. తద్వారా ఎరువులను వినియోగించాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఏఓ లక్ష్మి, ఏఈఓ పి.వెంకట్రావు, జెడ్పీఎన్ఎఫ్ ప్రతినిధి శ్రీకాంత్, వీపీఏలు కె.విష్ణుప్రియ, జి.కవిత, స్థానిక నాయకులు సురేష్, అమరేంద్రరెడ్డి, నాగేంద్రప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

ముత్తుకూరు : ముత్తుకూరు పంచాయతీలోని బలిజపాళెం ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ వేడుకలు బుధవారం రాత్రి ఘనంగా జరిగాయి. ఎంఈఓలు మధుసూదన, హేమసుందర్‌లు పాల్గొని, పాఠశాల సాధించిన ప్రగతిని వివరించారు. హెచ్ఎం లలిత, ఉపాధ్యాయులు రైసాపర్వీన్, కృష్ణకుమార్, బ్రహ్మదేవి జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం తాన్య, ఎస్ఎంసీ చైర్మన్ దేవిక, గ్రామపెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సినీ కవి వెంకటేశ్వర్లును సత్కరించారు. విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

మౌలిక వసతుల కల్పనకు కృషి

తోటపల్లిగూడూరు : పంచాయతీల్లో మౌలిక వసతుల కల్పనకు అధికారులు కృషి చేయాలని ఎంపీపీ ఉప్పల స్వర్ణలత సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం బుధవారం జరిగింది. ఈ క్రమంలో అధికారులు పలు శాఖల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పంచాయతీల్లో మౌలిక వసతులు సరిగా లేక గ్రామీణులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయంలో పంచాయతీ అధికారులు నిర్లక్ష్యం వీడి గ్రామాల్లో తగిన మౌలిక వసతులతో పాటు కనీస సౌకర్యాలను కల్పించాలన్నారు. ముఖ్యంగా ఎండలు మండుతున్న నేపథ్యంలో నీటి ఎద్దడి రాకుండా చర్యలు చేపట్టాలన్నారు.

అధికారుల దుమ్మాపై మండిపాటు

కాగా సమావేశానికి పలు శాఖల అధికారులు డుమ్మా కొట్టడంపై పలువురు ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు మండిపడ్డారు. 21 శాఖల అధికారులు రావాల్సి ఉండగా 14 శాఖల అధికారులు మాత్రమే హాజరయ్యారు. దీంతో నరుకూరు ఎంపీటీసీ సభ్యుడు కొణతం రఘుబాబుతో పాటు పలువురు సభ్యులు, సర్పంచ్‌లు అధికారుల తీరును ఎండగట్టారు. గైర్హాజరైన అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. జెడ్పీటీసీ సభ్యురాలు శేషమ్మ తదితరులు పాల్గొన్నారు.

మత్స్య భవన్ ఆధునికీకరణకు ప్రతిపాదనలు



మత్స్య భవన్‌ను పరిశీలిస్తున్న నందన్

నెల్లూరు(బారకాసు): మత్స్య భవన్ ఆధునికీకరణకు ప్రణాళికలను రూపొందించి, పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కమిషనర్ నందన్ ఆదేశించారు. మూడో డివిజన్లోని మైపాడు రోడ్డు, సింహపురి కాలనీ, ప్రశాంతినగర్, వేణుగోపాలస్వామినగర్ తదితర ప్రాంతాల్లో బుధవారం ఆయన పర్యటించారు. మత్స్య భవన్‌లో వసతులను పరిశీలించారు. డివిజన్ పరిధిలోని కాలువల్లో పూడికతీత పనులు జరిగేలా చూడాలని సూచించారు. సింహపురి పార్కు, జాఫర్‌సాహెబ్ కెనాల్ కట్ట పాఠశాలను పరిశీలించారు. రామలింగాపురంలోని అన్న క్యాంటీన్‌ను సందర్శించారు.

దోమల నివారణకు చర్యలు

నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో ఫాగింగ్ ప్రక్రియను రెండు వారాలకోసారి అమలు చేస్తూ దోమల నివారణకు చర్యలు చేపట్టాలని కమిషనర్ నందన్ సూచించారు. కార్పొరేషన్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో పబ్లిక్ హెల్త్ విభాగం, వార్డు సచివాలయ శానిటేషన్ కార్యదర్శులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. రోడ్లపై నిరుపయోగంగా ఉన్న విద్యుత్ స్తంభాలు, సిమెంట్ బస్తాలు, బ్యాగులు తదితరాలను ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని చెప్పారు. వేసవి తీవ్రత దృష్ట్యా పారిశుద్ధ్య కార్మికులకు టోపీలను అందజేశారు. ఎంహెచ్ఓ చైతన్య, మలేరియా విభాగాధికారి జిజియాబాయి, వెటర్నరీ వైద్యుడు మదన్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

అభినందన

కమిషనర్ నందన్‌ను మున్సిపల్ మినిస్టీరియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాన్ని అందజేసి అభినందనలను తెలియజేశారు.

పారిశుద్ధ్య పనుల పరిశీలన



సూచనలు చేస్తున్న చైతన్య

నెల్లూరు(బారకాసు): నగరంలో ఇంటింటి చెత్తను తప్పక సేకరించాలని ఎంహెచ్ఓ చైతన్య ఆదేశించారు. 13వ డివిజన్లోని బాలాజీనగర్ తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను బుధవారం ఆయన పరిశీలించారు. మస్టర్ రిజిస్టర్‌లో హాజరేసిన పారిశుద్ధ్య కార్మికులు ఫీల్డ్‌లో పని చేస్తున్నారాననే అంశాన్ని తనిఖీ చేశారు. పారిశుద్ధ్య ఆటో, ట్రాక్టర్ డ్రైవర్లతో మాట్లాడి రోజుకు ఎన్ని ట్రిప్పులేస్తున్నారనే అంశాన్ని అడిగి తెలుసుకున్నారు.

జీజీహెచ్‌లో అన్నదానం



నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): నగరంలోని జీజీహెచ్‌లో గల సత్యసాయి సేవా ట్రస్ట్‌లో అన్నదానాన్ని బుధవారం నిర్వహించారు. తన అత్త నాగమ్మ జ్ఞాపకార్థం కార్యక్రమాన్ని వివేకానంద వాకర్స్ అసోసియేషన్ సభ్యుడు గట్టుపల్లి మాలకొండయ్య ఆధ్వర్యంలో చేపట్టారు. వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతల అమర్‌నాథ్‌రెడ్డి, సెక్రటరీ పొన్నం రవిచంద్ర, ట్రెజరర్ గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఘంటసాలకు ఘన నివాళి



మాట్లాడుతున్న జయప్రకాష్

నెల్లూరు(బృందావనం): నగరంలోని పురమందిరంలో ఘంటసాల వర్ధంతిని ఘంటసాల కళానికేతన్ అధ్యక్షుడు కోడూరు ఆనందరావు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఘంటసాల మధురగీతాలను గాయకులు పాటూరు శ్రీనివాసులు, నీలకంఠం శ్రీనివాసులురెడ్డి, సుజాత, షఫీ తదితరులు ఆలపించారు. నాట్యగురువు సురభి గాయత్రి శిష్యబృందం ప్రదర్శించిన ఆ పాత మధురాలు నృత్యరూపకం అలరించింది. అనంతరం పద్యకళాపరిషత్ అధ్యక్షుడు మెట్టు రామచంద్రప్రసాద్ మృతికి సంతాపం ప్రకటించారు. రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడు జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ జీర్ణోద్ధరణ పనులు



నెల్లూరు(బృందావనం): నగరంలోని రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థాన జీర్ణోద్ధరణ అభివృద్ధి పనుల్లో భాగంగా ఆలయ విమానగోపుర పంచనామా కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈఓ జనార్దన్‌రెడ్డి పర్యవేక్షించారు.

నిధుల విడుదలకు వినతి

నెల్లూరు రూరల్: జిల్లాలో థర్డ్ ఆప్షన్ గృహ నిర్మాణాల కాంట్రాక్టర్లకు నిధులను విడుదల చేయాలని బీజేపీ నేత మిడతల రమేష్ కోరారు. ఈ మేరకు అమరావతి హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ శివప్రసాద్‌ను బుధవారం ఆయన కలిశారు. సమస్యను పరిష్కరించాలని కోరారు.

- కశ్మీర్ లోయలో ఉగ్రవాదుల నరమేధాన్ని మిడతల రమేష్ ఖండించారు. మారణకాండలో జిల్లా వాసి సోమిశెట్టి మధుసూదన్‌రావు బలికావడం కలిచివేసిందని చెప్పారు.

7న జిల్లా స్థాయి మహిళా ఫుట్‌బాల్ లీగ్

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో జిల్లా స్థాయి సిటీ లీగ్ మహిళా ఫుట్‌బాల్ పోటీలను మే ఏడున నిర్వహించనున్నామని డీఎస్డీఓ యతిరాజ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహిళా క్రీడాకారుల ప్రతిభను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం, భారత క్రీడాప్రాధికార సంస్థ నిర్వహిస్తున్న అస్మిత సిటీ లీగ్ కార్యక్రమాల్లో భాగంగా దీన్ని జరపనున్నామని చెప్పారు. ఆసక్తి గల క్రీడాకారులు తమ ఎంట్రీలను జిల్లా క్రీడాప్రాధికార సంస్థలో ఈ నెల 30లోపు అందజేయాలని కోరారు. పాల్గొనే వారికి వయోపరిమితి లేదని, మొదటి మూడు స్థానాల్లో నిలిచిన వారికి బహుమతులను అందజేయనున్నామని వివరించారు.

అనుమతుల్లేని వెంచర్లపై ఉద్యమిస్తాం



డీఆర్వోకు వినతిపత్రమిస్తున్న నేతలు

నెల్లూరు రూరల్: అనుమతుల్లేని వెంచర్లపై ఉద్యమిస్తామని రియల్ ఎస్టేట్ వ్యాపారుల సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ముక్కు రాధాకృష్ణగౌడ్ పేర్కొన్నారు. ఈ మేరకు కలెక్టరేట్లో డీఆర్వో ఉదయభాస్కర్‌రావుకు వినతిపత్రాన్ని బుధవారం అందజేసిన అనంతరం ఆయన మాట్లాడారు. జిల్లాలో నుడా, డీటీసీపీ అనుమతుల్లేకుండా లేఅవుట్లను ఇష్టానుసారంగా వేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయమై సంబంధిత అధికారులు కఠిన చర్యలు చేపట్టాలని కోరారు. సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గణేష్‌నాయుడు, దామెర్ల శివప్రసాద్, ఉదయకుమార్, మధు, మోజెస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్య

నెల్లూరు (టౌన్): జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేలా కృషి చేయనున్నామని నూతన డీఐఈఓ సుబ్బారావు పేర్కొన్నారు. స్టోన్‌హౌస్‌పేటలోని కార్యాలయంలో బాధ్యతలను బుధవారం చేపట్టిన అనంతరం ఆయన మాట్లాడారు. వేసవి సెలవుల అనంతరం ప్రభుత్వ కళాశాలల పునఃప్రారంభ నాటికి అందరికీ పుస్తకాలను అందించేలా చర్యలు చేపడతామని చెప్పారు. అనంతరం ఆయన్ను కాంట్రాక్ట్ లెక్చరర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సునీల్‌శర్మ, కాంట్రాక్ట్ లెక్చరర్స్ జేఏసీ రాష్ట్ర కో చైర్మన్ కల్లూరి శ్రీనివాస్ తదితరులు సత్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ నేతలు కోటేశ్వరరావు, సురేష్, గౌతమ్, కిరణ్, బంగారు వెంకటేశ్వర్లు, లవకుమార్, దేవరాల వెంకటేశ్వర్లు, జేఏసీ నేతలు సుదర్శన్‌రావు, సుబ్బారావు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

సత్తాచాటిన హాస్టల్ విద్యార్థులు



కవిత



కొమరగిరి లావణ్య

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): పదో తరగతి పరీక్షల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లు, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధించారు.

ఎస్సీ హాస్టళ్లలో..

ఎస్సీ హాస్టళ్లల్లో 402 మంది పదో తరగతి పరీక్షలకు హాజరు కాగా 322 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 80.10 శాతం ఫలితాలను సాధించారని ఎస్సీ సంక్షేమ శాఖాధికారిణి శోభారాణి బుధవారం తెలిపారు. 23 హాస్టళ్లల్లో నూటికి నూరు శాతం ఫలితాలను సాధించారన్నారు. 26 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించి తమ ప్రతిభ చాటారని చెప్పారు. వింజమూరు బాలికల హాస్టల్ విద్యార్థిని నందిని 574 మార్కులతో ఎస్సీ హాస్టళ్ల విభాగంలో మొదటి స్థానం, లింగసముద్రం బాలుర హాస్టల్ విద్యార్థి పృథ్వీ 571తో రెండో స్థానం, ఉలవపాడు బాలికల హాస్టల్ విద్యార్థిని కాజోల్ లక్ష్మీఅగర్వాల్ 568 మార్కులతో మూడో స్థానాన్ని సాధించారని తెలిపారు.

బీసీ హాస్టళ్లలో..

బీసీ హాస్టళ్లలో 551 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా, 473 మంది పాసై 85.84 శాతం ఉత్తీర్ణత సాధించారు. 360 మంది ప్రథమ శ్రేణిలో, 93 మంది ద్వితీయ శ్రేణిలో, 20 మంది తృతీయ శ్రేణి సాధించారు. వింజమూరు ప్రభుత్వ బీసీ బాలుర హాస్టల్ విద్యార్థి పచ్చవ వైదిక్ 584 మార్కులతో బీసీ హాస్టళ్లలో ప్రథమ స్థానంలో నిలిచారని వివరించారు. 81 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించార ని బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ వెంకటలక్ష్మమ్మ తెలిపారు.

ఎస్టీ హాస్టళ్లలో..

ఎస్టీ హాస్టళ్లలో 315 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా, 246 మంది పాసై 77 శాతం ఉత్తీర్ణతను సాధించారు. 160 మంది ప్రథమ శ్రేణిలో, 60 మంది ద్వితీయ శ్రేణిలో, 20 మంది తృతీయ శ్రేణి సాధించగా, గొలగమూడి ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల విద్యార్థిని కొమరగిరి లావణ్య 548 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచిందని జిల్లా గిరిజన సంక్షేమాధికారి పరిమళ తెలిపారు.

గురుకుల పాఠశాలల్లో..

జిల్లాలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకులాల్లో 642 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 590 మంది పాసై, 91.90 శాతం ఉత్తీర్ణత సాధించారు. పెద్దపవని గురుకుల విద్యార్థిని సవలం కవిత 593 మార్కులతో గురుకుల పాఠశాలల విభాగంలో రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిందని గురుకులాల జిల్లా సమన్వయాధికారి పద్మజ తెలిపారు. జిల్లాలోని మొత్తం 8 గురుకుల్లాల్లో పెద్దపవని గురుకులం నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించిందని వెల్లడించారు. కండలేరు 95.06 శాతం, సంగం 87.65, బుచ్చిరెడ్డిపాళెం 97.56, ముత్తుకూరు 97.62, ఆదూరుపల్లి 92.31, కోడూరు 91.14 శాతం, బోగోలు 73.68 శాతంతో జిల్లాలో 91.90 శాతం ఫలితాలు సాధించారని ఆమె వివరించారు.

సిద్ధి విఘ్నేశ్వరాలయ వార్షికోత్సవం రేపు



ఆహ్వాన పత్రికలను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

నెల్లూరు(బృందావనం): పప్పులవీధిలోని సిద్ధి విఘ్నేశ్వరాలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని విశేష పూజా కార్యక్రమాలను శుక్రవారం నిర్వహించనున్నామని ఆలయ కమిటీ చైర్మన్ బయ్యా ప్రసాద్ తెలిపారు. నగరంలోని పాండురంగ అన్నదాన సమాజ కార్యాలయంలో ఆహ్వాన పత్రికలను బుధవారం ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. పూజా కార్యక్రమాలకు భక్తులు తరలిరావాలని కోరారు. ఆలయ ప్రధానార్చకుడు మాచవోలు కోటేశ్వరశర్మ, పాండురంగ అన్నదాన సమాజ అధ్యక్ష, కార్యదర్శులు మెంటా నరసింహారావు, చలువాది వెంకటేశ్వర్లు, ఆలయ కమిటీ సభ్యులు కొలపర్తి అనిల్‌కుమార్, సత్యనారాయణ, సోమిశెట్టి కిషోర్‌బాబు, వనమా సురేష్‌కుమార్, లీలామోహన్ పాల్గొన్నారు.

పది పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ



రామయ్యబడిలో..



డీసీఆర్ జెడ్పీ హైస్కూల్లో..



వెంకటేశ్వరపురంలోని నగరపాలక పాఠశాలలో..



వైష్ణవి



అమృతప్రియ



మహిమ



పూజిత



జువేరియా

నెల్లూరు (టౌన్): పదో తరగతి ఫలితాల్లో నగరంలోని పలు పాఠశాలల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు. వీరిని ఆయా స్కూళ్లలో నిర్వహించిన కార్యక్రమాల్లో బుధవారం అభినందించారు.

- కిశోర్స్ రత్నం స్కూళ్ల విద్యార్థులు విజయభేరి మోగించారని విద్యాసంస్థల జనరల్ మేనేజర్ రామ్మూర్తినాయుడు తెలిపారు. సరస్వతీనగర్‌లోని స్కూల్లో విద్యార్థులను అభినందించిన అనంతరం ఆయన మాట్లాడారు. నారాయణ 595, ఉదయ్‌ప్రవీణ్, నవదీప్ 594, చరణ్‌తేజ్, రాహిణి 593, రిషికారెడ్డి, రిషితా, సఫియా సుహానా, గాయత్రి 592, సింధుహాసిని, సాయిక్ష 591, హంసిని, మధులిక, పూజితారెడ్డి, గిరివర్ధన్ 590 మార్కులను సాధించారని వివరించారు. విద్యాసంస్థల డైరెక్టర్లు కృష్ణకిశోర్, వాసంతి అభినందనలను తెలియజేశారు. మేనేజర్లు రాజేష్, అజయ్‌సింగ్, ఏఓ తుహీనా పాల్గొన్నారు.
- రత్నం హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపారని కరస్పాండెంట్ వేణుగోపాల్ తెలిపారు. లక్ష్మీపురంలోని హైస్కూల్లో విద్యార్థులను అభినందించిన అనంతరం ఆయన మాట్లాడారు. బద్రినాథ్ 596, చారుమతి 593, సంతోష్ 592, మోహనీష్ 591, సాత్విక 590 మార్కులను సాధించారన్నారు.
- మేధా స్కూల్ విద్యార్థులు హవా సృష్టించారని కరస్పాండెంట్ కొండారెడ్డి తెలిపారు. విద్యార్థులను అభినందించిన అనంతరం ఆయన మాట్లాడారు. మేఘవర్షిని 582, రహమతున్నీసా 576, సాబ్రిన్ 568, అబ్దుల్ సమద్ 561 మార్కులు సాధించారని చెప్పారు.
- విజయకృష్ణ స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని స్కూల్ డైరెక్టర్లు వెంకటరెడ్డి, కృష్ణారెడ్డి తెలిపారు. మూలాపేటలోని పాఠశాలలో విద్యార్థులను అభినందించిన అనంతరం వారు మాట్లాడారు. భానుపవిత్ర 593, శ్రీవర్షిత 591, మాలీహా 587 మార్కులను సాధించారన్నారు.
- రవీంద్రభారతి స్కూల్ విద్యార్థులు విజయకేతనాన్ని ఎగురవేశారని జోనల్ ఇన్‌చార్జి శ్రీహరి తెలిపారు. ఫతేఖాన్‌పేటలోని పాఠశాలలో విద్యార్థులను అభినందించిన అనంతరం ఆయన మాట్లాడారు. అఫ్రోజ్ లతీఫ్ 592, ప్రద్యుమ్న 588 మార్కులు సాధించారని వివరించారు. జోనల్ డీన్ శ్రీనివాసులురెడ్డి, ప్రిన్సిపల్ సుమలత, ప్రిన్సిపల్ వంశీకృష్ణ పాల్గొన్నారు.
- నేతాజీ పైలట్ స్కూల్ విద్యార్థులు విజయదుందుభి మోగించారని కరస్పాండెంట్ సుబ్బారెడ్డి తెలిపారు. శ్రీనివాసాగ్రహారంలోని స్కూల్లో విద్యార్థులను అభినందించిన అనంతరం ఆయన మాట్లాడారు. నవీన్‌స్వరూప్‌రెడ్డి 594, బవేష్‌వర్ధన్, వినయ్‌కుమార్ 591 మార్కులను సాధించారని చెప్పారు. స్కూల్ ప్రెసిడెంట్ వేదవతి సుబ్బారెడ్డి, డైరెక్టర్లు నరేంద్రరెడ్డి, సుబ్రమ్, అలేఖ్యారెడ్డి పాల్గొన్నారు.
- వీపీఆర్ ఫౌండేషన్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటారని నిర్వాహకులు తెలిపారు. కనపర్తిపాడులోని పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. గాయత్రి 587, వైష్ణవి 584, వర్ష 581 మార్కులను సాధించారని వివరించారు.
- నారాయణ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని విద్యాసంస్థల డైరెక్టర్ పొంగూరు రమాదేవి, జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. నగరంలోని పాఠశాలలో విద్యార్థులను అభినందించిన అనంతరం వారు మాట్లాడారు. దీక్షిత ప్రియ 598, కుందనవర్షిత, సాయిబిల్వేష్, తన్వీ, రోహన్‌వరుణ్, భవ్యశ్రీ 597, వెంకటజితేష్‌కుమార్‌రెడ్డి, తనూషా, సుమైరా, దీపక్‌సాయి, ప్రలేఖ్యారెడ్డి, వెంకటకార్తీక్, వెంకటలక్ష్మీ నేహా, జీతూ 596 మార్కులను సాధించారని చెప్పారు.
- రామయ్యబడి విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారని హెడ్‌మాస్టర్ వేదమూర్తి తెలిపారు. మూలాపేటలోని పాఠశాలలో విద్యార్థులను అభినందించిన అనంతరం ఆయన మాట్లాడారు. లహరి 576, శరణ్య 574, దివ్య 573, రామ్‌చరణ్ 549, షామీర్ 524, మన్మథరావు 515, జాస్మిన్ 512, ప్రశాంత్ 509, శ్రీరామ్ 505 మార్కులను సాధించారని తెలిపారు. ఉపాధ్యాయుడు కమతం సుబ్బారావు పాల్గొన్నారు.
- డీసీఆర్ జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు విజయబావుటా ఎగురవేశారని హెచ్ఎం కృష్ణారెడ్డి తెలిపారు. శ్రీలేఖ 576, నిలోఫర్, నిరంజన్ 570, సాయిప్రియ 567, ఆఫ్రీద్ 565 జావీద్ 554, మార్కులు సాధించారన్నారు.
- జిల్లాలోని కేజీబీవీల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించారని సమగ్రశిక్ష ఏపీసీ వెంకటసుబ్బయ్య తెలిపారు. విద్యార్థులను అభినందించిన అనంతరం ఆయన మాట్లాడారు. 428 మందికి గానూ 394 మంది ఉత్తీర్ణులయ్యారని చెప్పారు. వైష్ణవి 573, అమృతప్రియ 569, మహిమ 567 మార్కులను సాధించారని తెలిపారు.

నెల్లూరు సిటీ: ధనలక్ష్మీపురంలోని వీబీఆర్ పాఠశాల విద్యార్థి జ్వాలా 595 మార్కులను సాధించిందని స్కూల్ డైరెక్టర్ శ్రీనివాసులురెడ్డి తెలిపారు. తేజస్విని 594 మార్కులను సాధించిందని వివరించారు.

- రూరల్ మండలంలోని 15 పంచాయతీల్లో గల జెడ్పీ ఉన్నత పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపారు. కృషినగర్ పాఠశాల విద్యార్థి పూజిత 595 మార్కులు సాధించి రూరల్‌లో టాప్‌లో నిలిచింది. నవలాకులగార్డెన్స్ పాఠశాలలో మహ్మద్ జువేరియా 594, పెనుబర్తి పాఠశాలలో హరిప్రియ 585, కనుపర్తిపాడులోని పాఠశాలకు చెందిన లక్ష్మీకామాక్షి, నిశ్చల్‌రెడ్డి 584, సౌత్‌మోపూరులో రేణుక, పవన్‌తేజ 583, నారాయణరెడ్డిపేటలో గోపీచంద్ 574, మాదరా జుగూడూరులో మోనిక, మస్రూన్ 568, కోడూరుపాడులో భార్గవి 562, ములుమూడిలో అశ్మిత 555, కొత్తూరులో గిరీశ్వర్ 549, అల్లీపురంలో శ్రీవల్లి 547, హౌసింగ్ బోర్డు కాలనీలో ధనలక్ష్మి, భువనేశ్వరి 536, ఆమంచర్లలో హర్షిత్‌కుమార్ 507, పాతవెల్లంటిలో వెంకటేశ్వర్లు, హనీష్ 454, పొట్టేపాళెంలో సిరి 418 మార్కులను సాధించారు.

నెల్లూరు(అర్బన్): లిల్లీ లిటిల్ ఫ్లవర్ ఇంగ్లిష్ మీడియం స్కూల్ విద్యార్థులు విజయకేతనాన్ని ఎగురవేశారని కరస్పాండెంట్ కృష్ణచైతన్య తెలిపారు. పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దీపిక, పవన్‌కుమార్ 591 మార్కులను సాధించారని చెప్పారు.

నెల్లూరు(వీఆర్సీసెంటర్): వెంకటేశ్వరపురంలోని నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. సనా 589, సుహానా, ఆర్షియా 571, అక్షయ 558, ఫాజిల్ 557, విజయ్‌కుమార్ 555 మార్కులను సాధించారు. వీరిని ప్రధానోపాధ్యాయురాలు మంజులవాణి తదితరులు అభినందించారు.